# వెలుగులోకి వచ్చిన చలంగారి ప్రహసనం

వావిలాల సుబ్బారావు

ఇన్నాళ్లు లోకానికి తెలియకుండా ఏ మారుమూలనో పడిఉన్న చలంగారి రచన ఒకటి బయటి కొచ్చింది. "మదన సామకాకార్తవీర్యము" అనే ఈ ప్రహసనాన్ని శ్రీ వేదుల సత్యనారాయణశాస్త్రి చింతా దీక్షితులుగారు, గుడిపాటి వెంకటాచలం ముగ్గురు కలసి వ్రాశారు. చలంగారు సమిష్టికర్తృత్వంలో పాలు పంచుకోవటమూ ఆశ్చర్యమే. వేదులవారితో పంచు కోవట మూ ఆశ్చర్యమే. ఈ ప్రహసనంలో ఎవరు ఏ భాగం వ్రాశారో చెప్పటం సాధ్యంకాదు, పద్యాలు శ్రీ వేదులవారే అయిఉంటారు. చలంగారి చేతికి అలవాటయిన మలుపులు, చెణుకులు, కొన్ని ధారాళం గానే కనిపిస్తున్నాయి.

ఆనాటి నాటక పదర్శనలు హాస్య భాజనత్వానికి చలంగారు వ్రాసిన- "నాటకం"అన్న కథనుగూడ ఉదాహరించు కోవచ్చును. తత్కాలీన నాటక రచనలన్న, ప్రదర్శనలన్నా చలంగారికున్న ఏవగింపు ఇంకా అనేక ఇతర రచనలలో గూడ కనిపిస్తుంది అట్లాంటి అన్నింటిలోకి ఈ నాటకం బహుశా మొదటిదేమో!

దీని పత్రంమీద "నాటక ప్రహసనము' అని శీర్షిక ఉంచారు. "కవ్యుద్దండ కొండమాచార్య ప్రణీతంబగు మదన సాతుకా కార్యవీర్యమను ద్విరగైకాంక మహానాటకము యొక్క ప్రదర్శనము అని వివరణ వ్రాశారు. నాటక కర్త కొండమార్యుడనే కల్పిత కవి అని, అది ప్రదర్శనలో వెర్రివాలకం వేసిన తీరును నాటక ప్రహసనం పేరుతో ఈ కవిత్రయం వ్రాశారని మనం అర్థం చేసుకోవా లన్నమాట " ప్రదర్శనకు మహాయోగ్యమని మహామహా వాళ్లంతా మెచ్చుకొన్నారు" అని లోపలి శీర్షిక పేజీలో ప్రశంసగా వ్రాశారు. నాటి రచయితల మొదటి పేజీలోనె ఎగతాళి చేసారు.వాగాడంబరాన్ని

ఈ నాటకానికి శ్రీ భావరాజు వెంకట కృష్ణారావుగారు ఎనిమిది పేజీల సుదీర్ఘమయిన పీఠికవ్రాశారు. అది దాదాపు నాటికమంత ఉంది. నాటి నాటకరంగం రచన-ప్రదర్శన రెండుగూడ ఎంత కృతకంగ రసహీనంగా ఉన్నాయెూ వ్రాసి వా పోయారు. స్వతంత్ర కల్పనా శక్తిలేదు లోకానుభవం లేదు. భావనాశక్తి శూన్యం. రాసకళలేదు. నాటకీయం లేదు. చేతగాని క్షీణ ప్రబంధ విన్యాసాలు నాటకంలో ప్రవేశించి అటు ప్రబంధము, ఇటు నాటకము కాకుండా పోయినాయి.

పూర్వగ్రంథాలనుండి చౌర్యం చేసిన సమాసాలు, వికృతమయిన సంగీతపు మెట్లు. పార్శీ, ఇంగ్లీషు బాణీల అనుకరణలు ఛందోబద్ధమయినవచనాలే పద్యాలు.

ఆహార్యానికివస్తే పాత్రోచితంగాని దుస్తులు గుమాస్తా పాత్ర కుగూడ చమ్కీకోటు, తురాయి కిరీటము, రాజుకు మల్లే నడుముకు కత్తి, సాంఘిక పౌరాణిక భేదాలు లేవు. చెరి ఒక పద్యపాదం పాడె రాగమాలికతో పద్యం పూర్తి చేయటం మాట్లాడు కొనటాలు, పోట్లాడు కోవటాలు, ప్రతిజ్ఞలు, అన్ని అనవసరపు పద్యాలే. యతుల కష్టాలు, గణబారాలు పాతపురాణ వదాలు నరేనరి ఇంకామాట్లాడితే స్వగతంలో పద్యాలు వాటికి వన్సుమోర్లు గూడాను.

పాత్ర చిత్రీకరణలు సమాన యోగ్యంగఉండ వు. ప్రతి పసివాడిపాత్ర ప్రహ్లాదుడి మూస పోస్తారు **వేదాంతులు** భక్తి తన్మయాలు. ఇప్పటి దాకా పోట్లాడి ఇప్పుడే గడపదాటిన భర్త కోసం భార్యగారి విరహపద్యాలు. చంద్రోపాలంభనలు. యాసతెలుగులో మాట్లాడిన ఇంగ్లీషు దొర వెంటనే గ్రాంధికంలో పద్యం చదువుతాడు. భరత వాక్యంగూడ అయిపోయిన తర్వాత వేదిక మీదనే - నటులు వేషాలలో ఉండే రేపటి నాటిక ప్రదర్శన గురించి వ్యాపార ప్రకటన చేస్తారు. ఇట్లాంటి. నవరస దౌర్భాగ్యాలను ఈ రూపకంలో ప్రహసనం చేసారు.

కళా రూపాలలోని అసౌందర్యాన్ని చలంగారు మన్నించలేరు. ఒకడి జీవితంలో కళారాహిత్యం ఉంటే అదివాడి దౌర్భాగ్యం. కళా రూపాలే సౌందర్య హీనులయితే దిక్కేమిటి? ఉప్పుకే ఉప్పదనం పోతే ప్రత్యామ్నాయం ఏముంది? ఈ బాధను కోపరూపంలోను, అపహాస్యరూపంలోను అనేకసార్లు చలంగారు తన రచనల్లో వ్యక్తం చేసారు. "తెలుగు నవల" అనే చిన్న రూపకంలో, ప్రబంధ భాషతోను బెంగాలీ అనుకరణతోను వస్తున్న నాటి నవలలను అవహేళన చేసారు. "తెలుగు నవల" ప్రహసన రీతికి ఈ "మదన సాయకా కార్తవీర్యము" ( ఈ శీర్షిక వాలకం చూడండి) సన్నిహితంగా ఉండటంవల్ల ఈ రచన ప్రణాళికలోను, సంభాషణా రచనలోను చలంగారి హస్తవాసమే ఎక్కువగా ఉందేమోననిపిస్తుంది. పద్యాలు వేదుల వారివైయ్యుంటాయి.

1960, నాటకం, కొత్త చిగుళ్లు, విచిత్రనళీయం కథలూ తెలుగునవల ఆత్మసంపర్కం అమలినశృంగారంపై హేళన) రూపకాలు - వీటితోపాటు చలంగారి రచనల్లోని అవహాస్య నైపుణ్యాన్ని అధ్యయనం చేయటానికి ఈ పుస్తకం ఒక నూతన ఆధారం.

పుస్తకం అంతా అయిపోయిన తర్వాత రెండు ప్రకటన లున్నాయి. "రాణా ప్రతాపసింగు" "సంపూర్ణ మహాభారతము' 'శతావధాని వేదుల సత్యనారాయణ శాస్త్రి (సాహితీసమితి) రచించినట్లు అందులో ఉంది. ప్రకటన వాక్యాలను చూస్తే ఇది గూడ అపహాస్యంలో భాగమేనా! అని శంక కలుగుతుంది. పరిశీలించాలి " .. నాయిక పాటేశ్వరీ దేవి పతిభక్తి చదివి తీరవలెను. పుష్పకుమారీ తేజసంగుల, ప్రేమ వాహిని పొంగి పొరలు చుండెను.' 'మచ్చుకు ఈ రెండు ప్రకటన వాక్యాలు చాలును. ....

ఇక నాటకం చదవటం మంచిది.

# మదనసాయకా కార్తవీర్యము

సేకరణ : వావిరాల సుబ్బారావు

# అరుదైన చలం కాన్క

## మారుపేరుతో చలంగారు రాసిన ఈప్రహసనం చాలా కాలంగా అందుబాటులో లేదు. ఒక విధంగా ఎవరికీ తెలీదు కూడా 'ఆహ్వానం' పాఠకులకు ఇది మా కానుక



## నాంది

శ్రీరస్తు

(ఉత్తరోదాహృత మదన సాయక 'నాంది' చదువును)

శా. శ్రీమద్ఘోర దవానలంబు పగిదిన్ చెల్వారఁనొప్పించి సౌ
దామం బట్లు క్షణంబులోన నిరఁవొందన్ వంటకాష్టాళిక
గ్నీఁమాంద్యమ్మురగిల్చి పొల్తుఁకల కెంతే
యూర్పుభారంబు ప్రా
పై మాఁన్పించిఁన వాయుదేవుడొగి సభ్యశ్రేణి రక్షించుతః

(నాంద్యంతమున ఉత్తరోదాహృత కార్తవీర్యుడు కండువా వేసికొని వచ్చి బిళ్ళగన్నే రుపువ్వులూ మాచిపత్రీ సభ్యులపై జల్లి)

కార్త--ఈనాడు కవ్వద్దండ కొండయాచార్య విరచిత నాటక ప్రదర్శనంబు మీ కన్నుల విందుగా ప్రదర్శింప సమకట్టిన మాయుద్య మంబు సఫలంబుగాదే, మీరలు కోర్కెలూర కనులార గని వీనులార నాలకించి సారంబు మీర నపారంబగు మాభారం బంతయు తీర మీర లుదారశూరులై చె  కారంబు చూపెదరుగాక.


గీ. కార్తవీర్యునిఁ భక్తి విక్రుఁమముఁ మెచ్చి
మదనఁసాయకఁ విరహంపు మమతనెరిగి
బాలకుడొఁనర్చు వేదాంతఫలము దెలిసి

శ్రీమహావిష్ణు శంభుల చెలగి మలగి
ఒగిని మీయాత్మ లానంద మొందుగాత.

అదిగో అప్పుడే మదనసాయకాకృత వంట ధూమంబు, మదీయ సంగీత సంతోషచ్ఛాయలు మీయాత్మలందు వోలె రంగస్థలంబు నలము కొనుచున్నది. కావున మేమేగి మాపాత్రల ధరించివత్తుము.

(వెళ్ళిపోవుచు సభ్యులకు మ్రొక్కుచున్నాడు.)

# మదనసాయకా కార్త్తవీర్యము



-తొలిరంగము-

(ప్రదేశము: కార్తవీర్యుని వంటయిల్లు. మదనసాయక వంట వండుతూనూ, కార్తవీర్యుడు అప్పుడే బహిర్భూమికి వెళ్ళి కాళ్లు కడుగు కొని చేతితో చెంబు పట్టుకొనిన్నీ ప్రవేశము. మదనసాయక బనారసు చీర, మెడలో తెల్లపూసలూ పచ్చపూసలూ, తలమీద పచ్చ రిబ్బను వున్న విగ్గు,చీనాసిల్కు జాకెట్టూ, చేతిలో చేతిరుమాలు, నడుముకు గిల్టువడ్డాణమూ, మొగముకూ మెడకూ చేతులకూ ఫేసుఫౌడరూ, బుగ్గలమీద ఎర్రమచ్చలూ, పెదిమలకు ఎర్రరంగూ, కనుబొమలకు నల్లరంగూ, కాళ్ళకు స్టాకింగ్సూ, ముంజేతులకు లక్కమురుగులూ లక్క మురిడీగొలుసులూ దాల్చి జేబురుమాలుతో లేని చెమటబొట్లను అద్దుకొనుచున్నది. కార్తవీర్యుడు గిరజాల విగ్గూ, చెమ్కీషరాయీ, మొహమల్ చెమ్కీకోటూ, తెల్లమేజోడూ (చెప్పులు లేవు), గీరునామమూ, చెవులకు తగిలించిన పూసలదండా, మొహానికీ చేతులకీ మెడకీ ఫేసుపౌడరూ, తురాయివున్న అకుపచ్చని జరీకుచ్చుల తలపాగా, పక్కనుంచి వేలాడుతూవున్న కత్తీ ముంజేతికి రిష్టువాచీతో వచ్చి చెంబు కింద బెట్టి జందెము సవరించుకోంటూ)

గీ. కాలఁ మరుగుచుండె కావునఁ ఆఫీస్కు
వేళదప్పిఁపోవు, విధుసమముఖి!
ఇంతవఱఁకు పొగుపుఁయే కంపుగొట్టదు
ఎట్టు లరుగుఁవాడ యిందుముఖిరో.

మనోహరిణీ! నాయనుంగుప్రేయసీ! కచ్చేరీకి వెఁడలుటకు కాలంబు పెల్లుగ నతిక్రమించుచున్నఁయది. మార్తాండుండు నభోభాగంబున తొమ్మిదిగంటలైఁ చొప్పున ప్రజ్వరిల్లుచుఁన్నాడు. ఆఁలస్యంబైన మా యెకీమీఁదు (దొర) మధ్యందినమార్తాండుని పగిది మండిపడగలాఁడు. 'అలస్య మమృతం విషమ్మ' ను నార్యోక్తి వినమే.

మద--ఏమిచేఁయగలదాన ప్రాణేశ్వరా, అక్కఁటా!

మ. అఁకటా, నాథ! మదీయప్రాణసఖ! నవ్వారంభ
నెట్లోర్తుము
న్నేఁక మారేను కడిందివంట చెఁఱుకు న్నొప్పంగ
దెమ్మన్న మీ
రఁకటా! పౌరుషవిక్రమాఁఢ్య, మహిమాఁఢ్యా, మీరు
తేలేదు నే
నిఁక కాల్గంటకు వంటచేయగల సాహిత్యంబు
చూపించెద

అయ్యో! ఈ వంటచెఁఱకుతో నే నేక్రియ వంట సాగింపగలదాన? అక్కటా! (స్వగతము)

సీ. పగటిపూటను నింగి వరలెడి యో సూర్య
వంటచేయంగ తోడ్పడగరాఁవె
గాఢాంధకార దుర్గర్వంబు చెండాడు
శశి! వంటచేయంగ సాయపడవె
మిన్కుమిన్కున దివి మెఁఱసెడిఁ యుడులార
వంటచేయంగ తోడ్పడగఁరాఁరె
దశముఖంబులఁ వెల్గు తరళ దిక్కులు మీరు
వంటచేయంగ తోడ్పడగఁరాఁరె

గీ. పచ్చికఱ్ఱలతో నేను పడెడిపాట్లు
అబలఁ నసహాయఁ నతిసుకుమార దేహఁ
నన్నుగనిఁ బ్రోవరావయ్య తెఁన్నుగనక
కొట్టుకొనుచుంటి నక్కటా! కోర్కెమీర.

కార్త--నతీమణీ! ఏఁవమాలోచించుచుంటివి? నేనేమిచేయువాఁడ? మగఁవాని కుద్యోఁగంబును సతీతిలకంబులకు వంటయు నలువ శాశింపలేదా?

(స్వగతము. బిగ్గరగా మాట్లాడుచున్నాడు. ప్రేక్షకుల కందరికీ వినబడుచున్నది. లేకపోతే 'లవుడర్' అని కేకలు వెయ్యరా. కాని మదనసాయకకు మాత్రము పాపము వినపడదము లేదు.)

అహ! యీఁ యలివేణి కెట్టిదురవస్థ ప్రాప్తించె. ఆఁడుఁవారిస్థితి దలచుఁకొన్న దుఃఖావహముగ నున్నది. ఎట్లంటేని

సీ. పొఁగమాతీమండని ప్రొయ్యిలో కట్టెలు
వింజామఱంబుఁలే వెలది నీఁకు
మురిగినఁపేఁడలో మురియునలుకు, గుడ్డ
హంసతూఁలికఁపాన్పె యతివనీఁకు
అట్టగట్టినఁ మసిఁ అంట తప్పేలాలు
దాఁసీజనంబులే తఱుణి నీఁకు
పేఁడలోఁ నలుకంగ వెలిగెడి పెడ ప్రొయ్యి
సింహాసనంబె ఓ చెలియనీఁకు
ఆలోచించుచు రాగము
తీయుచుండును)

(తెరలో--గీతపద్యమురా--)


కార్త--(తెరవంకతిరిగి) వోరుమ్ముయ్. గీతపద్యంలేదు. ఏమీలేదు. తరవాత యేడు.

తెరలో--అకటా! నేఁ నీమె.

కార్త--(ప్రేక్షకులవేపు తిరిగి) అకటా నేనీమె బాధనుచూచి యెట్లోర్చువాఁడ. (మీసముపై చెయ్యివేసి)

శా. ఫాలాక్షుం డెఁదుర్రైనగానిఁ ఘటినీ పంచాఁమదాకార

సం
ధాలాఁలాంఛన సంకటావనినిషిద్ధాహేఁమపాత్నాన్న ని
ష్కాలామారణ దారుణాంబునిధి సంస్కారాగ్ని
సంశీలుడై
యేలావచ్చిన వచ్చునిమ్ము యికనే నీవంట
మాన్పించెదన్
(మీసము తిప్పుచున్నాడు. ఊడినది. తగిలించు
కొనుచున్నాఁడు.)
మదన--ఆశ్చర్యమాశ్చర్యము--ఊరడిలుము.
గీ. ప్రాణనాఁథ, మనోహర, ప్రాడ్వివాక,
సుగుణఁగణధామ, సుత్రామశోభనాంగ
మాఁర నిర్జితశోభనాకార, శూర,
నలిఁనదఁళనేత్ర భాస్వదుద్ధాఁమగోత్ర
కార్త--ఆకర్ణాంతవిశాలనయనా! వల్లభరసాయనా!
(హార్మోనియం వాయించువానివైపు దిరిగి)--హార్మోనీ,
హార్మోనీ రా వెధవా.
(ప్రేక్షకులవేపు తిరిగి)--
మ. అతివాఁ, చెప్పెద నొక్కమాట సారిది
న్నాలింపుఁమాయింక పై
కుతుకంబారగ గంటలయ్యె వది నీకున్‌బుద్ధిలేదేమి?
సం
తఁతవిస్ఫారకుశీర వాఁర విలసద్ఘమ్మిల్ల పుల్లాబ్జ శో
భితఁ దుఁర్ధాంతనితాంతకాంత వితతీ! వేమాట లిం
కేటికే.
(శృతి కలుపుకొని ముఖారికోసము కూనురాగముతీసి
భైరవితో)
గీ. అరయ నీ విట్లు వంటచేయకఁయె యున్న
ఘోరఁముగ నాఁదు యెకిమీఁడు కోపపడును,
నేను నాఫీఁసునకు బోవలేనుగాఁదె!
అరయుము మిక నాదుదారి సుందర ముఖారి.
మదన--పంచప్రాణనాయకా, మోక్షదాయఁకా, (అపశ్రుతిగా)
ఉ. దుష్కర కంటకాఁవృతి విధూత పరేత వినూతనోద్ధతా
విష్కృత సత్తురుష్కు! విలపింపగ నీకిటులేల చాలు నీ
ముష్కర తాప్రసంగఁము; ప్రఁమోదముఁ జెందితి; 
వేగిరంబు నీఁ
దుష్కృత కార్యఁభారమునఁ దోషిని నే నెటులోదు?
భర్తరో!
కార్త--శా. ఓసీ యేఁటికి మాటలాడుదువు నీ
యొయ్యారముల్ దుష్కర
ప్రాసాదంచిత వాఁగ్విలాసరచనాప్రాగల్భ్యదుర్వార సం
త్రాసోద్యఁత్పరిరంభకుంభపటలీ ప్రారంభరంభోర్వశీ
ఝూసాఁదిత్యవిలాస వైభవమునన్ జంఝూటి
సాగింతువే?
మదన--ఉత్సాహ॥ చాలుచాలు మాటలేల సారసాక్ష!
వేడ్కమై
కార్త--చాలునంచు పల్కనేల సారసాక్షి కోర్కెమై
మద--వేళకిట్లు వంటమాన వవెర్రినంచు తల్చితో



కార్త--వేళగీళలేదునాకు వెర్రిముండ నోఁరుముయ్.
(రాగమాలిక)
మదన--సీ. బిల్హరిన్ గై కొంచు వేవేగ నిటులాడ
చెల్లునే నీకుఁ నో జీవితేశ!
కార్త--కల్యాణి యిటునీవు కాఋకూఁతలుకూయ
మదమెక్కెనే నీకు మంజువాణి!
మదన--కన్నడేలను నీకు కాంతుడా! మాటలు
పడలేను నేనింక ప్రాణఁనాథ!
కార్త--భైరఁవీ! మాటలు పడకున్న యీవంట
వేగంబుకాఁలేదు విరులబోఁడి
మదన--గీ. శంక భరణా! యిటు శంకలేక
వంకకూఁతలు కూఁయుట నింకమాను
కార్త--తోడిఁ వారలు నవ్వ నాతోడునీడ!
రంతులేటికి సంగీతరాగవరుస
(అంత కత్తి దూయపోగాఁ కత్తి వొరనుండి రాదు.
విసుగెత్తి ఒరతోకూడా కత్తి వాడిస్తూ)
కార్త -మ. డొక్క వాలిక చేతుఁనేనిపుడున్‌సతీమణి
వింటివా
మదన--మ్రొక్కుచుదానను నన్ను కాఁవుముఁ మోహనాంగ
సుధీమణీ!
కార్త--ప్రక్కలన్ని యు విఱుగ దన్నెద, భామినీమణి
కాచుకో!
మదన--కుక్కవలె నను జూడదగునా కోమలాంగ
మనోహరా!
పంచచామరము
కార్త--సరోజనేత్ర వోరుముయి చంపివేతు నిప్పుడే
మదన--బిరాన వెర్రిమొర్రిమాట వీడుమింక రక్కెదన్
కార్త--కరాళఘోరఖడ్గమెత్తి కాంత గొంతు కోతునే
మదన--సురాళిమెచ్చ ప్రాణనాథ! జుట్టుపీకి వై చెదన్
(వారి కొడుకు సనకసనందనాధుడు ప్రవేశము.
నాలుగేండ్ల వయస్సు. చెమ్కీకోటూ, బనియనుషరాయీ,
గిఱజాలవిగ్గూ, చెవులకు పూసలూ లోలకులూ, ముక్కున
అడ్డబాసా, కాళ్ళకు మేజోడుమీద గజ్జెలూ, చేతిలో
తాళాలజతా, మొహానికీ చెతులకీ, మెడకీ చెర్రీబ్లో నమూ,
పక్కనుకత్తీ, మెళ్ళో పూసలూ, కోటుకు తగిలించుకున్న
రెండు మెడల్సూ--ఒకటి వెండిది, ఒకటి బంగాఋపుది,
అర్ధనిమీలిత నేత్రుడై)
సనక--(స్వగతము) వెండియు అఖండ
బ్రహ్మాండంబంత
యు దేవుండు నిండియుండ, చండతఋమండలాఁదిత్యఁ
మండితంబైఁ గండుమీఱియుండు నీ భూమండలంబునఁ
నొండొరుల కిట్టి భండనంబు లుండఁ నేటికో? తిండితిని
యూఱకుండనేఱక దండుమీరి కొండచిలువలవలె
కండలు పెంచి ఉద్దండపిండంబులై రండు రండని అక్కటా!

కొట్టుఁకొం దురేగాని బుద్ధిప్రాయంబై) క్షణంబున నాశంబుగాంచు జీవనంబుల యింబు లెరుంగక మౌర్ఖ్యంబున.

మ. తనువున్‌శాశ్వతమంచుఁ నమ్మి ధనము ధాన్యంబు లైశ్వర్యభా
గ్యనితాంతూఁర్జిత వైభవంబుఁవయి పేరానం విడంజాలకే
ల, నఁరుల్ మూర్ఖత నిట్లు లుబ్ధగుణతా లాభంబునం భ్భాంతులై
యనఁనయంబున్ కలహంబులాడెదరొ యాఁహా ముగ్ధసందిగ్ధులై.

(కళ్ళుమూసి పరవశముజెంది నృత్యముచేయుచు తాళములు వాయిస్తున్నాడు.)

(మైసూరుకోలాహలమట్టుహిందూస్తానీ వసంతప్రియ రాగము ఇంగ్లీషు మిశ్రజంపె తాళము. (హమేరే జాగాయిరే-వలె) సరిగమ నిధపమ సరిగమపధ నిసరి గమధసప

పల్లవి--ఈమాయ తెమలింపవయ్యా

అ. ప--శ్రీకర, శుభకర, భయహర॥ ఈమాయ॥

1. పుట్టినదాదిగ--పొట్టపోయుటే
   గట్టిగనమ్మిన--గాడిదలముమేము॥ ఈమా॥
2. దారాపుత్రాదులు--ధరనశాశ్వతమని
   మరచి తిరిగిదము--మన్మధపితనిను॥ ఈమా॥
3. రక్తమాంస మెముక--రణంబిది దేహము
   ముక్తిమార్గమును--మునినుతగానము॥ ఈమా॥
4. పాపరోముల--పడిపడి చచ్చుచు
   ఆపద్బాంధవ--అశ్రుమోచనా॥ ఈమా॥

సభ్యులు--హియర్, హియర్, వన్సుమోర్ కార్తవీర్యుడూ, మదనసాయకా అతనివైపు చూడనట్లు అతనిమాట విననట్లు నటిస్తూ, కాలితోమాత్రము తాళము వేయుచుందురు.)

సభ్యులలో ఒకడు--ఆహా! ఏమిగాన మేమిగానము. నారదుడో తుంబురుడో, కిన్నరుడో లేక ఆశంకరుడో లేక సాక్షాత్తూ ఆహయ గ్రీవుడో కావలయు లేకున్న యిట్టిగానము లోకసామాన్యసాధ్యమా.

సభ్యులలో యింకొకడు-ఆహా! ఏమినృత్యము యేమిభక్తి! ఆ వినాయకుడో, విభీషణుడో, విమలాదిత్యుడో, విక్రమసింహుడో కావలయు. లేకున్న సామాన్యుల కిట్టియద్భుతప్రభావంబు సాధ్యంబే.

కార్త--(మదనసాయక నుద్దేశించి) ఈమాటూ మెడల్ వీడే కొట్టే స్తాడేమో వెధవ.

మదన--(కార్తవీర్యునితో) ఈ మాట్సు నాకొస్తుందనుకుంటున్నా.

తెరలో--ప్రకాశముగా తల్లి--

నసక--(ప్రకాశముగా తల్లిదండ్రులను చూచి) జననీజనకులారా, కూర్మి తల్లిదండ్రులారా, అస్మదీయ మాతాపితలారా, నన్నుగన్న నాన్న అమ్మలారా? మీరీతీరున నూరక వైరంబుమీరఁ నోరారఁ పోరాడుచుండ కన్నుఁలార నే నేరీఁతి నారయఁగలాడ. ఇస్సీ! దుస్సహం బగుఁ సంసారంబునుండి మోక్షఁసామ్రాజ్యంబునందుఁ మార్గం బెరు గకఁ అజ్ఞానాంధకారంబునన్ బడిఁ సచ్చిద్వివేకం బార్జింపం జాలక మూఢులై యేఁల రూఢిమెరయ కలహమాఁడెదరు? కుర్రడనగు నేను మీకు బోధింప నెంతవాడను.

గీ. సతికిఁ ప్రాణంబు దైవంబుఁ పతియగాదె?
పతికిఁ వంటసేఁసెడు యది సతియెగాదె!
పతికిఁ సతికిని వైరంబె. సతికిపతికి
నరయఁ సఖ్యంబు కూర్మిమై నమఁరవలఁయు.

ఉ. కావున మీరఁలింక నొడికారము మీరగ నూరకుండినన్

కార్త--తీవరమార నిట్లు తెగనీల్గెదవేటికి కుర్రకుంకరో

మదన--ఈవిధి కుర్రవానిఁ మడులే వినకేఁటికి తిట్టిపోసెదర్

కార్త--ఛీ! వికచాబ్జనేత్ర! సుత! చెచ్చెర నేఁనిక వెళ్లిపోయెదన్.

(కత్తి తిప్పుతూ నిష్కృమించును.)


మదన-హా ప్రాణేశ్వరా! నఁన్నువీడి యీతెన్నుఁన కన్నుగానక మున్నీటియల కన్నుఁమిన్నగా నన్నుఁ మన్నింపక క్రన్నన వన్నెచిన్నెఁల నెన్నక తన్నులుతన్ని మన్నులోనికి ద్రోసి మాటాడక మారుమొగముతో మానసంబున మమతను మరచిఁ మన్నింపఁక మనఁలుట మరి యాదయా?


(నేలకొరగును)

ననక-అమ్మా, ఊరడుమూరడుము. గతజలసేతుబంధనమేల? నో రెండిపోవ విలపించినను అఁలిగిపోయిఁన నీఁ ప్రాణేశుండు విశేషించి నాతండ్రి తిరిగిఁరాడు. కష్టములు కాపురముండవు. పుట్టుట గిట్టుట కొఁరకే! చీఁకటితరువాత వెఁన్నెల వచ్చునట్లు కోపము తరువాత దఁయగలుగుటయే మానవ జీవిత ఘన రహస్యము. తొల్లి హిరణ్యకశ్యపాదు లిట్టిఁరుగారే. నీవు విచారం బుడిగి కర్తవ్యం బాలోచింపుము.

మదన-తండ్రీ, యెట్లుభరింతునోయీ, హాప్రాణేశ్వరా! ఎంత పని చేసిపోతివి. ఇంత జరుగునని కలనైన తలంపనై తినిగా. హా దుర్విధీ! మావంటి దంపతుల యనురాగపాశముల వంటనిమిత్తమై నీవు త్రెంపుటకు మే మేఁమపఁకార మొఁనరించితిమి? హామనోనాయకా, ఈ వియోగ మెట్లోర్తు? ఎచ్చోటనుంటివోయీ హృదయేశ్వరా! నిముసమైనను యెడబాయనని బాససేసి వాసిమీర నిట్లు తీసివేసి త్రోసివేసి నన్యాఁశివఁలె పోవుట దోసముకాదా? హా! ఎట్లోర్తును.

సీ. తరులాఁర గిరుతాఁర హరులాఁర సురలాఁర
సొంపుగాఁ నానాధు జూ పరయ్య
నదుఁలార గదులార, పొఁదలార చెదలార
సొంపుగా నాఁనాధు జూపరయ్య





పులుఁలార యలులారఁ మలరార చెలులార
సొంపుగాఁ నానాధుజూపరయ్య

గీ. అబలనఁగు నన్ను వీడి దా నలుకగూడి
విరుపుమాఁటాడి ప్రాణంబు వెడల తోడి
తిండిలేకుండఁ తామాడి తిరుగనోడి
పూవువలె వాడి వాఁదాడిపోయెనేడి?

సనక-ఏమిటి నీకీవెర్రి? తల్లీ! సకలధర్మశాస్త్రశోధితవగు నీ కీ యవి వేకము తగునా? ఎక్కడితండ్రిఁ యెక్కడినీవుఁ యెక్కడినేను. ఇదంతయు వట్టి భ్రాంతియని తెలిఁయనైతివిగా. మాయామయంబగు నీ జగఁత్తున నాతండ్రియని నాభర్తయని నాపుత్రుడని మమకారంబున భ్రాంతినందెదరు. దానింబట్టియే దుఃఖసాగరంబగు నంసారం బిట్లు మిమ్ముల తుచ్ఛేంద్రియ సుఖానువర్తులనుగా జేసి సకలలోక పరాయణుండగు శ్రీమన్నారాయణునినుండి పరాన్ముఖులఁ గావించుఁచున్న యది. అపుత్రస్య గతిర్నాస్తి యను నార్యోక్తి వినమే?

మదన-ఆహా! యీ విరహ మెట్లోర్తును. ఒక్కనిముషముఁ మ త్ప్రాణవిభునిఁ బాసి యెట్లుఁ నిలువగలదాఁన. ఓహో మదనా!

(పార్శీభూపాలరాగము అమెరికన్ ఏకదృతాళము.)

1. ప. మదనా, నీకింత-మదమా
అ.ప. బలమా చాపలమా కోకిలమా. మద.
చ. అబలనేనని-అందచేసుక
పూవుబాణముల-పుండ్లుచేసెదవు. మద.

2. ప. వసంతా నీ కింత-పొగరా
అ.ప. తొగరా, వగరా, దోరాధీరా, నగరా. వసం.
చ. ఓర్చలేరా-ఓరిపశువా
అర్చనల-అర్పించుదానను. వసం.

3. ప. మలయఁమారుత-మంచివాడవె
ఆ.ప. బలఁవంతుడ నాకేమనిఁయు-బలలతో
నిగ్రహించెదవా.మల.

4. ప. చంద్రా! నీ చంద మిదిఁరా
అ.ప. మందాకినీ వీచికల పోల్కినుండెదు చంద్రా.
చ. గురుని పత్నితో-కోర్కెఁ మీరగఁ
మరులు పడినఁ-మన్మథాంగ. చంద్ర.

అయ్యో నేనింక భరింపజాల.

పరమేశ్వరా, లోకద్బాంధవా, ఆర్తశరణ్యా, యింక నాకు వేయి జన్మంబులకైనఁ యీపతినే నా ప్రాణేశ్వరునిగా చేయుమని ప్రార్థించుఁచు యింతటితో విరమించు చున్నాను.

హాపుత్రా, కనకాంగ, నాగారాబుపట్టీ. ఇంతలోనిన్ను బాసిమూర్ఛ మునింగెదనని ఎన్నడైన కలగంటినే? నీజాతకమును సృష్టించినఁ జ్యోతిష్కుఁలు సకల భూఁవలయ మేలుదువనిఁ చెప్పిరిగాని ఇట్టి బెట్టిదంపు చెట్టకర్మంబునకు గురియగుదువనిరా? హా హతవిధీ! నీకన్ను కుట్టెనా? నీకడుపు మండెనా? కాలయాపనం బగుచున్నది. ఇంకమూర్ఛ మునుంగుదాన.

తెరలో-పుస్తకంలో లేనివన్నీ చెప్తున్నా వేమిరా.

మదన-నేనీ విరఁహబాధ కోఁర్వజాల. కుమారా! దుఃఖింపకుము. పన్నీరిత్యాది పదార్థంబుల నన్ను మూర్ఛందేర్పుము. తల్లిలేని కూన వయ్యెదవురా నాయనామూర్ఛ నుండి లేచుపర్యంతమూ! అయ్యో ఎట్లోర్తు.

తెరలో-న్వంతకవిత్వం ఏడవకోయి. అప్పుడేమూర్ఛపోకు వెధవా యింకా పద్యముంది.

మదన-నోరుముయ్యి. జ్ఞాపకంలేదు.

సనక-ఇక బ్రదుకఁజాలనేతఁల్లీ. నాగతేమి చెప్పితివి ఏమికావలెను. త్రాడా, విషమా లేక నుయ్యా?

మదన-హా ప్రాణనాథా॥

(మూర్ఛతో మెల్లిగా పడుచున్నది. యవనికజారును.)

తొలిరంగము సర్వము సంపూర్ణము.

తుదిరంగము

(ప్రదేశము: ఆఫీసుగది. కార్తవీర్యుడు తనబల్లదగ్గిర రాసుకుంటూండగా దొర వొచ్చినాడు. ఫ్లెమింగుదొర నల్లషరాయీ, తెల్లకోటూ, పచ్చ వేష్టుకోటూ, ఆకుపచ్చని మేజోడూ, బ్రౌను బూట్సులూ, డైమాను మచ్చల టై, (కాలరు లేదు.) దొరటోపీ, నోట్లోపొగగోట్టము (పొగ రావడం లేదు) కుక్కకుకట్టిన గొలుసు చేతితోనూ, నడుముకు కత్తీ, వెనుక కొంచెము కనిపించుచున్న పిలకా, చేత్తో తుపాకీ, మొహానికి వత్తుగా బూసుకున్న సుద్దా జేబులోంచి వేలాడుచున్న గొలుసూ, జేబులోంచి తొంగిచూస్తూన్న ఎర్రపిల్కు చేతిగుడ్డాను. కార్తవీర్యుడు యిది వరలో వేసుకున్న డ్రస్సే వేసుకొనివున్నాడు.)

దొర-ఒరీ, ఫూల్, కాట్‌వీర్, ఇంతా అలాష్యంచేషీ ఎందూకు వచ్చినావ్. వెంటానె ఎక్ప్లనేషన్ యిచ్చివెయ్యీ. నికూఎన్నిమరూల్ చప్పినానూ చూడు-బగర్ నీబుద్ధీఉన్నీ పోగు పెట్టా పోయింది. రాస్కల్

శా. ఓరీమూర్ఖ! యెరుంగఁవో వినఁవా దర్పోద్ధూత
తీవ్రానల
క్రూరాధాఁర కరాల దొంప్పునలినీ క్రుఁద్ధోన్న
తద్దేవఁతా
ప్రారాకాఁర సమీరమాఁరణ
వియత్పాంచమదేభాఁసుర
స్ఫారావారము, నన్నెరుంగవటరా? క్రూరాత్మ
కుక్షింభరా!


కార్త-మదీయపోషకా, దుర్వారవిక్రమాఢ్యా--

దొర-నిపూ నోర్ మూస్కో; నికూ ఈడినం ఒకా పావలాపైను వేషినాను. ఇక్షూకో పో.

కార్త-స్వామీ, నన్నేలినదొరా--

(దొర వినిపించుకోకుండా నిష్క్రమించును )

(స్వగతము) హావిధీ, ఇంక నే నెట్లోర్తు? ఈయవమాన



మెట్లు సహింతు? నన్ను దరిజేర్చువా రెవ్వరునులేరా? భార్యయావాదాడును పుత్రుడాయుఁపదేశ మొఁనరించును. దొఁరయా శిఁక్షించును. ఇంక జీవించ ఫలమేమి? ఇంతయవమానంబు పొందినా యర్థాంగి యాననం బెట్లుగాంతు పసలేనియీ--

తెరలో-పద్యముందిరా

కార్త-ఛాప్ అవతలకుపో.

పసలేని యీ వినవుజీవితంబు:కన్నుననురుఁల దొరంగుట యిను మంత సుకరంబుఁగాఁదే. ఈ తుచ్ఛ ప్రాణంబులను వదలి చెచ్చెర నచ్చి దానందపదవి బుచ్చుకొనెద.

(అనికత్తిదీయును. తెరవైపుచూచును. ప్రాంటరులేడు. కొంతసేవు ఆలోచించి) నేనునిజముగా మనోవాక్కాయకర్మంబుల కచ్చేరిలో గుమాస్తాగా నుంటినేని, నేను దొరగారి ధర్మము నతిక్రమింపనేని, నా భార్య తాను జెప్పుకొను విధమున బహు పతివ్రతయేయేని; ఏకపత్నీ వృతుండనగు నేను శ్రీమన్నారాయణ చరణారవింద మకరందపాన మత్తుండనేని, నేను మాసంబునకు గడియించుచున్న జీతంబు యిరువది రూపికలేయేని, యీ ఖడ్గరాజు మొక్క నిమేషమాత్రమున నాప్రాణముల దీయుగాక! హా ప్రాణేశ్వరీ! మదనసాయకా! (అనిపొడుచుకొన బోవును. వెనుకనుంచి "అగుఅగు" అని కేకలు.)

(వెనకనుంచి శ్రీమహావిష్ణువును, సాంబశివుడును వచ్చి కత్తిపట్టుకొను చున్నారు. శ్రీమహావిష్ణువు ఆకుపచ్చని బనియను, పచ్చని పట్టుబట్ట నెత్తిమీద నెమలిఫించము, మెళ్లోనూ చెవులకీ పూసలు, మొహాని గీరునామమూ, తెల్లని పొడరూ, చేతిలో అట్టచక్రం-అట్టగరుత్మంతుని మీద కాళ్లానించేడు. చేతికి రిష్టువాచీ. సాంబశివుడు పులిచర్మం చుట్ట బెట్టుకున్నాడు. పెద్ద తెల్లనిగడ్డం, తలనిండా జడలు, జడలమధ్య డాకురేకు చంద్రవంక, నుదుట ఎర్రని పెద్దపొట్టు, కాళ్ళకి స్టాకింగ్సు, నడుముకు స్ప్రింగుబెట్టా, చెతిలో రెండు రబ్బరుపాములూను)

శ్రీమ - (సాంబశివునితో రహస్యంగా) ప్రాంటరు లేచిపోయాడు. నాకు పార్టు రాదు ఎలాగ.

సాం - (రహస్యముగా) నాకూరాదు. తోచినట్టు కొట్టేద్దాం. వీడికిగానే వచ్చునా ఏమిటి?

కార్త - (రహస్యముగా) నాకసలే రాదు. ఎవరికి తోచింది వారు తడుముకోకుండా చెప్పితేసరి, తడుముకుంటే పట్టేస్తారు.

శ్రీమ - (సభ్యులవంక తిరిగి) వత్సా, నీ భక్తికి మెచ్చితిమి. నా నాభీకమలంబున నుద్భవించిన కమలసంభవుని ద్వారా ఈ జగత్తు నేను సృష్టించినదాదిగ ఎన్నడును యిట్టి భక్తి యెరుంగ. ఆహా! ఎంత సాహసము. ప్రహ్లాద నారద హరిశ్చంద్ర గండభేరుండాది భక్తులం గాంచితిని గాని, ఇంత అభిమానవంతు లెవ్వరును లేరు. నలువది యెనిమిది పైసలకై ప్రాణముల బాపుకొన నుద్యుక్తుండ వైతివిగా! ఓహో! ఏమి నీపతాపము!

సాంబ-నీ సాహసప్రభావమున లోకములు దిద్దిరం దిరిగినవి. తారలు తలక్రిందైనవి. నాకైలాస మదరినది. వినాయకుడు క్రింద పడ వాని బొర్ర చిదికినది. నీకేవరములైన నిచ్చెదను. ఎన్ని కావలసిన నడుగుము. అన్నియు సిద్ధముగా నున్న విచ్చెదను.

కార్త-స్వామీ, మిమ్ముల స్తుతించుట మరచితిని, మిమ్ముల దర్శించిన సంభ్రమంబున నా మతియే పోయినది. మిమ్మెట్లు స్తుతింతుస్వామీ! దండకము మామూలు, కాని అది జ్ఞప్తికి రాకున్నది. ఒక గీతముతో ముగింతునా? ఏమిశలవు.

సాంబ-కాలాతీతమగుచున్నది. ఇంకెవరైన మమ్ముచూచిన ముప్పురాగలదు. వెంటనే కానిమ్ము.

కార్త-ఏరాగము తమకు ప్రీతి.

శ్రీమహా-నీలాంబరి కానిమ్ము.

కార్త-స్వామీ, అది నాకెప్పుడును ఆనందభైరవిలోని కీడ్చును. వచ్చువారము మదనసాయకనుండి నేర్చుకొని సిద్ధముగ నుందును. ఇప్పటికి అసావేరి కటాక్షించిన సంతుష్టుడ నయ్యేద.

సాంబ-సరే కానిమ్ము.

కార్త-శ్రీమహాశంభో, శ్రీ మహావిష్ణో, శ్రీ మహా శ్రీమహా శ్రీమహా శ్రీ శ్రీ.

శ్రీమ - వత్సా, కార్తవీర్యా, నీ హృదయము మే మెరుంగనిదియే. నీవు వేర మమ్ముల నుతింపవలయునా? చాలు చాలు, అనేకవేల బక్తులు మా దర్శనమునకై లోపల వేచియున్నారు.

(పోబోవుచున్నారు)

కార్త - స్వామీ వరములు.

శ్రీమ - ఈ సారి

కార్త - స్వామీస్వామీ నన్నేలిన దొరా ఫ్లెమింగూ

సాంబ - కానిమ్ము

కార్త - వద్యము రాకున్నది. వచనములో వరమడుగవచ్చునా?

శ్రీమ - నీకు రాను రాను మతి పోవుచున్నది. దండకమునుంచి గీతమునకు, గీతమునుంచి వచనమునకు వచ్చినాడు. నీలాంబరి రాదుట. వీనికి వరమలేమిటి? సాంబా రమ్ము పోదము.

సాంబ - పాపము పోనిమ్ము. ఇంత దూరము వచ్చి వరము లీయకున్న నాటకము సమాప్త మెట్లగును. వీడు తిరిగి పొడుచుకొనబోయినచో మనము రావలసిన వారమేగదా? వీ డూరకుండునా? మనము వచ్చినదాక అట్లే పొడుచుకొనుచుండును.

శ్రీమ - సరే కానిమ్ము, జాగ్రత్తగా నడుగుము.

కార్త - మహాప్రసాదము స్వామీ. నన్నింత అవమాన పరచిన యీ దొర అనేక పాపములు చేయుచున్నాడు.

ఇతనికి నరక ప్రాప్తి కాకుండ కైలాస మిప్పింపుడు.

సాంబ - నాకు వద్దు, వైకుంఠమే తెల్లదొరలకు,

శ్రీమ - కానిమ్ము - ఆహా ఎంతౌదార్య మెంతయౌదార్యము. తన విరోధి కొరకు మోక్షమడిగెనే తానేమియు కోరాడే.

కార్త - శ్రీమన్నారాయణా, మాధవా, సాంబశివా మీ నామోచ్చారణ నేమానవుండు సకల పాపంబుల దొరంగి కైవల్యపదవి జేరును. పరమపదించును. మిమ్ముల దర్శించిన నా కింకేమి కొదువ. నాకు మదన సాయకయు, వేళదప్పకుండ భోజనమును జాలును. అయిననిదియగుగాక

భరత వాక్యము.

మత్తకోకిల : లోకమందున మనుషులందరుఁ లోటు లేక మెలంగుతన్

వీకఁతోడతఁవంటి లెప్పుడే వేళపట్టుకు గావుతన్

నాకుఁగానిఁ యికేరికేనియు నాల్గణాల్ పై, పోవుతన్

మాకుఁనెప్పుడు సిరియుసంపదఁ మరియు నాయువుఁ నిచ్చుతవ్

శ్రీమ-తథాస్తు

సాంబ-తథాస్తు.

(అందరూ నిష్క్రమింతురు)

మంగళమ్.

తుదిరంగము

(అందరును కలిసి పాడుదురు. మదనసాయకా బాలుడూ ప్రవేశింతురు. మదనసాయక విగ్గు తీసివేసినది. క్రాపింగుగుండు. చీరె అట్లాగే ఉన్నది. జాకెట్టు లేదు. లోపల బనియను. వచ్చి శ్రీమన్నారాయణుని బుజములపై చెయ్యివేసి నిలుచుండి పాడుచున్నది.)

కార్త - (వెనుకటి డ్రస్సుతో బాటు పయిమీద కండువా వేసుకు వచ్చి) వచ్చేవారము, తొమ్మిదిన్నరకి, యీహాలులోనే శ్రీమాన్ కొప్పావ్రగడ శ్యామసుందరశాస్త్రులవారిచే రచింపబడిన సంగీత సాహిత్య వైచిత్ర్య నవీన భోజరాజీయము ప్రదర్శింపబడును. సీనుకు పది పార్సీమట్లు. ఈ దినమున మదనపసాయక ప్రదర్శించిన మెడలిష్టే జగన్మోహినీపాత్ర ధరించును.... ఒక్క నిముషము ... ఈ రాత్రి వచ్చిన ఆదాయము బ్రహ్మశ్రీ సుబ్బావధానిగారి అరవయ్యో యేట అయిదవ వివాహమునకై యిచ్చితిమి.

కరతాళధ్వనులు

ఇతి శ్రీమద్రమారమణ గోవిందో పాదారవింద

కృపాకటాక్ష వీక్షణ

విలక్షణంక్షిత క్షురత్కవిత్వ తత్వ రచిత పాత్ర

బోధాయనసూత్ర

బాదరాయణ గోత్ర పవిత్ర హేరుండాచార్య పౌత్ర

సంభేరుం

డాచార్యపుత్ర శరభానంద పరమహంస

పరివ్రాజకాచార్యవర్య దత్త కవ్యుద్దండ బిరుదజైత్ర

కొండయాచార్య ప్రణీతంబైన ద్విరంగం బగు

ఏకాంకనాటకంబు సర్వంబు

సంపూర్ణంబు.

ఓంతత్సత్,ఓంశాంతిః శాంతిః శాంతిః

ఇట్లు బుధ జనవిదేయుడు,

కొండయాచార్య

